# లాభం - నష్టం



**సుమన్:-** ఇది మా నాన్నగారి సొంత దుకాణం. అక్కడ ప్రతిరోజూ బజారునుండి సామాన్లు, వస్తువులు కొని ఊర్లో అమ్ముతారు.

**నీలమ్:-** మీ నాన్నగారికి దీనివల్ల ఆదాయం వస్తుందా? ఒకవేళ ఆదాయం వస్తే ఎలా?

**సుమన్:-** దాని గురించి నేనెప్పుడు అడగలేదు. ఈ రోజు మానాన్నగార్కి ఈ విషయం అడిగి చేప్తాను.

**రేఖ:-** అవును సుమన్ నేనుకూడా తెలుసుకోవాలి. మీ నాన్న గార్కి ఇలాంటి వ్యాపారంలో డబ్బులు ఎలా వస్తున్నాయో?

**సుమన్:-** (వాళ్ళనాన్నతో) నాన్న గారు మీ దగ్గర నుండి ముఖ్యమైన విషయాలు తెలుసుకోవాలి మీరు ప్రశ్నలకి సమాధానం చెబుతారా?

**నాన్నగారు:-** సరే సుమన్ తప్పకుండ చెప్తాను.

**సుమన్:-** మీరు దూకాణంలో వస్తువులు అమ్మడం ద్వారా మీకు ఆదాయం ఎలా వస్తుంది.

**నాన్నగారు:-** నేను కొన్ని సామాన్లు అమ్మటం వలన, నాకు వాటి మీద లాభం వస్తుంది. అలాగే ఒక్కొక్క సారి నష్టం కూడా వస్తుంది.

**సుమన్:-** అది ఎలా? నాకు దీని గురించి వివరంగా చెప్పగలరా?

**నాన్నగారు:-** చూడు సుమన్, నేను బజారు నుండి కొన్ని వస్తువులను ఎక్కువ మొత్తంలో కొంటుంటాను. ఎలా అంటే, నేను 100కేజీల పంచదారని 2500 రూ॥లో కొంటాను. ఇక్కడ పంచదార ఖరీధుని కొన్న ధర అంటారు.

**సుమన్:-** అంటె మనం కొన్నధరని కొన్నవెల అంటారా?




**నాన్నగారు:-** అవును సుమన్. మరి ఈ పంచదారని అమ్మడం వల్ల నాకు 2800 రూ॥లు వస్తాయి. ఇక్కడ నేను చక్కెరని 2800 రూ॥కి అమ్మిన దాన్ని అమ్మకం ధర అంటారు. ఐతే ఇప్పుడు చెప్పు సుమన్, ఇలా అమ్మడం వల్ల నాకు ఎంత లాభం వచ్చింది.

**సుమన్:-** మీకు 300 రూ॥లు ఎక్కువ వచ్చింది. నేను చెప్పింది సరైన దేనా?

**నాన్నగారు:-** చాలా బాగా చెప్పావు. ఇది నువ్వు ఎలా తెలుసుకున్నావు?

సుమన్:- నేను 2800 రూ॥ల నుండి కొన్న ధర 2500 రూ॥లు తీసివేశాను.

కాబట్టి 300 రూ॥లు వచ్చింది.

2800-2500=300

**నాన్నగారు:-** బాగా చెప్పావు. 2800= అమ్మకం ధర, 2500= కొనుగొలు ధర



**సుమన్:-** అవును నాన్నగారు. ఐతే దీని అర్ధం ఏమవుతుంది అంటే

అమ్మకం ధర-కొనుగోలు ధర=లాభం

**నాన్నగారు:-** అందు వల్ల, లాభం = అమ్మకం ధర - కొన్న ధర కానీ! సుమన్... నాకు ప్రతీసారి లాభమే రావడం కాదు. ఒక్కొసారి నష్టం కూడా వస్తుంది.

| |
|---|
| కొన్న ఖరీదు = కొనుగోలు ధర |
| ఎంతకి అమ్మితే = అమ్మకం ధర |
| లాభము = అమ్మకం ధర - కొన్న ధర |

**సుమన్:-** అదెలా నాన్నగారు?

**నాన్నగారు:-** చూడు సుమన్, ఒకరోజు నేను 100 కిలోల గోధమ 4500 రూ॥లకి కొన్నాను. కానీ అందులో కొన్ని గోధుమలు పాడైపోవడం వల్ల నాకు 4000 రూ॥లు మాత్రమే మిగిలాయి.

**సుమన్:-** ఓ..... అయితే కొనుగోలు ధర 4500 రూ॥లు. అమ్మిన ధర 4000 రూ॥లు అయితే మీకు 500 రూ॥లు తక్కువ వచ్చాయి.

**నాన్నగారు:-** నువ్వు చాలా కరెక్ట్‌గా చెప్పావు. ఇలా తక్కువ డబ్బులు రావడానికి నష్టం అంటారు. కాబట్టి అమ్మిన ధర కంటే, కొన్న ధర ఎక్కువ అయింది. అందువల్ల నాకు నష్టం వచ్చింది. ఇప్పుడు దీనితో నీకు అర్థం అవుతుంది.

**సుమన్:-** అవును నాన్నగారు. నీకు ఇది కూడా అర్థం అయ్యింది. అమ్మకం ధర కొన్ని ధర కంటే ఎక్కువ ఉంటే లాభం వస్తుంది. ఇప్పుడు నేను ఈ సమాచారాన్ని మాస్నేహితులతో చెప్పాలి.

**రేఖ:-** సుమన్, మీ నాన్న దగ్గర నువ్వు తెల్సుకున్న సమాచారాన్ని మాకు కూడా చెప్పు.

**సుమన్:-** ఇప్పుడు మీకు అర్థం కావడానికి ఒక ఉదాహరణ తీసుకుందాం. మానాన్నగారు ఒక బియ్యం బస్తాని 5000రూ॥లకి కొని 5500 రూ॥లకు అమ్మారు.

**ఈ ఉదాహరణలో:-**

1) బియ్యం కొనడానికి అయిన ఖర్చు = కొన్న ధర

2) బియ్యాన్ని అమ్మిన ధర = అమ్మకం ధర

3) అమ్మకం ధర కొన్న ధర కంటే ఎక్కువా? తక్కువా? ఎక్కువ కాబట్టి లాభం వచ్చింది.

**నీలమ్:-** ఇక్కడ కొనుగోలు ధర = 5000 రూ॥లు.

**రేఖ:-** అమ్మకం ధర లేదా విక్రయ ధర = 5500 రూ॥లె.

**సుమన్:-** ఆ...... అవును మీరిద్దరూ సరిగ్గా చెప్పారు. ఇప్పుడు మా నాన్నగార్కి ఎంత లాభం వచ్చింది.?

**రేఖ:-** నేను చెబుతాను సుమన్!

**సుమన్:-** ఆ..... తప్పకుండా చెప్పురేఖ.

**రేఖ:-** 5500- 5000 = 500 రూ॥లు.

**సుమన్:-** చాలా బాగా చెప్పావు. దీని అర్థం ఏమిటి అంటే

లాభం = అమ్మకం ధర - కొన్న ధర

**నీలమ్:-** అయితే మీ నాన్నగారు ఒక శనగపప్పు బస్తాని 2500 రూపాయలకి కొని, దానిని 2300 రూ॥లకి అమ్మిన తర్వాత లాభమా? నష్టమా?

**సుమన్:-** ఇక్కడ మానాన్నగారికి నష్టం వచ్చింది. ఎందు కంటే విక్రయ ధర లేదా కొనుగో లేదా అమ్మిన ధర కొన్న ధరకంటే తక్కువ కాబట్టి.

నష్టం = కొన్న ధర - అమ్మకం ధర

= 2500 - 2300

= 200 రూ॥లు

మా నాన్న గారికి 200 రూ॥లు నష్టం వచ్చింది.